ప్రజాశక్తి

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024   8 పేజీలు





ప్రకాశం   బాపట్ల



తవనం చెంచయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

తవనం చెంచయ్య

ఆశయ సాధనకు కృషి చేద్దాం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తవనం చెంచయ్య ఆశయాల సాధనకు కృషి చేద్దామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఒంగోలులోని సుందరయ్య భవన్ లో ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి... నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల అంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూనాటి ఆంజనేయులు మాట్లాడారు. తవనం చెంచయ్య ఉద్యమ జీవితం ఆయన స్వగ్రామమైన ప్రాసంగులపాడులో ప్రారంభమైందన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి పెంచాలని పోరాటం నిర్వహించారని తెలిపారు. గ్రామంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించిన ఆయన కమ్యూనిస్టు నేతగా ఎదిగారని వివరించారు. సిపిఎం నేతగా జిల్లాలో అనేక ఉద్యమాలను నిర్మించారని తెలిపారు. శాసనసభ్యునిగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని చెప్పారు. విశాఖ ఫ్యాక్టరీ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన వ్యక్తి తవనం చెంచయ్య అని వివరించారు. పార్టీ విధానానికి కట్టుబడి, జీవితాంతం నిడారంబర జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ తవనం చెంచయ్య జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. శాసనసభ్యునిగా ఉంటూ చాలా నిరాడంబర జీవితాన్ని గడిపారని వివరించారు. ఎమ్మెల్యే పదవిని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించారని తెలిపారు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఆ సమస్య పరిష్కారానికి నిరంతరం పనిచేశారని చెప్పారు. ఆనాడు పామూరులో ▶ 2లో



అగ్రహారంలో పేదలకు ఇచ్చే ప్లాట్లు

పేదలకు ఇళ్లస్థలాలు

పట్టా లెక్క వేళ.!

- నేడు ఒంగోలుకు రానున్న సిఎం జగన్
- జగనన్న కాలనీల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ
- నగరశివార్లలో అగ్రహారం వద్దకు జనాన్ని భారీగా తరలించేందుకు ప్రణాళికలు
- సభకు ఎంపీ మాగుంట వస్తారా? లేదా? అన్నదే చర్చ



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికలకు వేళ వచ్చేసింది. మరోవైపు ఒంగోలులో పేదలకు పట్టాలు చేతిలో పెట్టే వేళ కూడా రానే వచ్చింది. ఐదేళ్లు అనేక అవాంతరాలతో పేదలకు పట్టాలు ఇవ్వలేని ప్రభుత్వం తర్జనభర్జనలు పడి ఇప్పుడు ఇస్తోంది. అదీ ఎన్నికల కోడ్‌కు ఇరవై రోజులు కూడా లేని వేళలో.. ఇదే ఇప్పుడు పాలక, ప్రతిపక్షాల నడుమ రాజకీయ దుమారానికి కారణమైంది. సిఎం జగన్ చేతులమీదుగా శుక్రవారం నాడు ఒంగోలులోని 22 వేల మంది పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తాడేపల్లి నుంచి నేరుగా జగనన్న లేఅవుట్ వేసిన అగ్రహారం వద్దకు సిఎం జగన్ రానున్నారు. అక్కడే అన్ని ఏర్పాట్లూ చేశారు. హెలీప్యాడ్‌తో పాటు సభావేదికలు ఆగమేఘాలపై ఏర్పాటు చేశారు. నగరంలోని అన్ని డివిజన్ల నుంచి 25 వేల మంది లబ్ధిదారులున్నందున వారందరినీ అక్కడకు తరలిస్తున్నారు. అయితే సిఎం జగన్ చేతులమీదుగా నలుగురైదుగురికి లాంచనంగా ఇస్తారు. తర్వాత ఆయన ప్రసంగమే కీలక ఎజెండాగా ఉంటుంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పట్టాల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రాజకీయంగా ఆయన పార్టీ తీరుపై చాలా కాలంగా మనస్తాపంతోనే ఉన్నారు. ఎంపీ మాగుంటకు టిక్కెట్టు విషయంలో పార్టీ పెద్దలపై ఆయన ఇప్పటి వరకూ యుద్ధమే చేశారు. ఆయన ప్రయత్నాలు ఫలించాయా? లేదా? అన్నదీ తేలే సమయం వచ్చేసింది. రాజకీయంగా తను అనుకున్న అంశాన్ని పక్కనబెట్టేసి ఇళ్ల స్థలాలపై ఎక్కువగా దృష్టి సారించారు. ఇటీవలే రైతుల నుంచి కొన్న భూములకు నిధులు మంజూరు చేయించారు. వాటిని రైతులకు అందజేశారు. భూములను స్వాధీనం చేసుకొని లేఅవుట్లు వేస్తున్నారు. ప్రస్తుతానికి లబ్ధిదారులకు పట్టాల నమోదు ప్రక్రియ జరుగుతోంది. సచివాలయాల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పేదలకు పట్టా చేతిలో పెట్టే కార్యక్రమం అధికారికంగా చేపట్టారు. ఎన్నికల సమయానికి చేతికి పట్టా ఇస్తారు. భూముల్లో హద్దురాళ్లు పాతి ఎవరికి ▶ 2లో

టిడ్కో ఇళ్లు ఎప్పుడిస్తారో.?

- జిప్లస్-3 ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు
- ఎప్పుడిస్తారో చెప్పకుండా కాలం వెళ్లదీస్తున్న పాలకులు
- ఏడేళ్లు గడుస్తున్నా నిర్మాణాలపై సమగ్ర సమీక్ష శూన్యం



ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులో టిడ్కో ఇళ్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. అర్హులకు ఇళ్ల పట్టాల పేరుతో ప్రభుత్వం శుక్రవారం ఒంగోలు నగరంలో 22 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వనుంది. ముఖ్యమంత్రి చేతులమీదుగా పట్టాలు అందజేసి పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పట్టాలు మంజూరయిన వారికి కూడా ఇదో పండుగనే చెప్పాలి. అయితే ఏడేళ్లుగా టిడ్కో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారిని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వం గుర్తు చేసుకోవాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఏడేళ్ల కిందట నగరంలో జిప్లస్3 పద్ధతిలో ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు ప్రభుత్వం నగరంలో 15,958 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వారితో లబ్ధిదారుల వాటాగా రూ.27.48 కోట్ల డబ్బులు డిపాజిట్‌గా కట్టించారు. మూడు కేటగిరిలుగా ఇళ్లను విభజించి ఈ డబ్బులు కట్టించుకున్నారు. మొదటి విడతలో చింతల, కొప్పోలు సమీప ప్రాంతాలలో ఆరు వేల మందికి ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు పనులు చేపట్టారు. 70 శాతం నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత టిడ్కో ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని రివర్స్ టెండరింగ్‌కు వెళ్లింది. పనులు కొన్నాళ్లు నిలిపివేసింది. రివర్స్ టెండరింగ్ తరువాత తిరిగి పనులు ప్రారంభించింది. ఆ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఎప్పటికి పూర్తవుతాయి...? లబ్ధిదారులకు ఇళ్లు ఎప్పుడిస్తారు? అనే దాని మీద నిర్ధిష్టత లేదు.

4128 కుటుంబాలు ఎదురుచూపు..

మొదటి విడతలో ఇళ్ల నిర్మాణం చేపట్టిన వాటిలో 4128 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. దీంతో అప్పటికే నిర్మాణాలు ప్రారంభం కాని 1872 ఇళ్లను రద్దు చేశారు. 4128 ఇళ్లను నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇస్తామని ప్రకటించారు. గడిచిన ఐదేళ్లుగా 4128 మంది ▶ 2లో

పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలెక్కే వేళ..!

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడనేదీ చూపడం ఇప్పట్లో సాధ్యమా? అంటే కష్టమే. అదంతా ఎన్నికల తర్వాత జరగాల్సి వ్యవహారమే.. ప్రస్తుతానికి పట్టాలు ఇచ్చామనే మాట చెప్పుకోవడానికి బాలినేనికి అవకాశం వచ్చింది. ఎన్నికల్లో చెప్పుకోవడానికి ఇబ్బంది లేకుండా పోయింది. ఈ లబ్దిదారులే ఎన్నికల్లో తనను గెలిపిస్తారని ఆయన ఆశిస్తున్నారు. ఎందుకంటే గతంలో ఆయన పట్టాలు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ కూడా చేయబోమంటూ ప్రకటించారు. ఎట్టకేలకు పట్టా కాగితాలు మాత్రం చేతిలో పెట్టే ప్రక్రియను పూర్తి చేశారు. అయితే నగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు గత ప్రభుత్వ హయాం నుంచే సమస్యాత్మకంగా మారాయి. గత ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్లను పూర్తి చేయకుండా వదిలేశారు. నిర్మాణాలు దాదాపుగా చివరిదశకు చేరి ఆగిపోయాయి. వాటిని అలాగే వదిలేశారు. ఇప్పుడు మళ్లీ పాతిక వేల మందికి పట్టాలు పేరుతో కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. టిడ్కో ఇళ్లను ఏం చేస్తారనేదీ ఇప్పటికీ స్పష్టత లేదు. తాము అధికారంలోకి వచ్చాక టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయడంతో పాటు మిగిలిపోయిన పేదలకు రెండు సెంట్ల స్థలం, ఇళ్లు ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఇది కూడా లబ్దిదారుల్లో కొత్త ఆశలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే ఇప్పుడు కేవలం సెంటున్నరే ఇస్తున్నారు. ఇది పేదలకు ఎందుకూ పనికిరాదని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. రెండు సెంట్లు ఇస్తామంటున్నారు. ఒకవేళ ప్రభుత్వం మారితే ఈ లేఅవుట్లు అన్నీ మారిపోతాయా? అన్నదీ ఆలోచించాల్సిన అంశం. ఎన్నికల సమయాల్లో చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు పేదలతో చెలగాటం మాదిరిగానే ఉన్నాయి. ఇప్పుడు జరిగే ఏ కార్యక్రమమైనా కేవలం ఓట్ల ఎజెండాతోనే అని భావించక తప్పదు. ఇక పార్టీపరంగానూ అనేక అవాంతరాలు.. అంతరాలు తాజాగా పెరిగాయి. ముగ్గురు సిట్టింగులకు టిక్కెట్లు పోయాయి. ఎంపీకి తిరిగి టిక్కెట్లుపై స్పష్టత లేదు. దీంతో వీరంతా పార్టీలో ఉంటారా? లేదా? అన్నదీ సంశయమే. కొత్త కోఆర్డినేటర్‌ను బలవంతంగా వేశారు. ఆయనే ఇప్పుడు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. సిఎం జగన్ పాల్గొనే సభకు ఎంపీ మాగుంటను ప్రోటోకాల్ ప్రకారం కలెక్టర్ ఆహ్వానించారు. పార్టీపరంగా ఎలాంటి నిర్ణయం ఉందనేదే ఇప్పుడు కీలకం. ఎంపీ శిబిరంలో సాగుతున్న చర్చను చూస్తే ఒకవేళ వచ్చినా సిఎం జగన్ స్పందన సరిగా లేకుంటే ఇబ్బంది పడాల్సి వస్తుందని ఢిల్లీలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తున్నారు. ఆయన రాకపై సందిగ్ధమే నెలకొంది. టిక్కెట్ రాని ఎమ్మెల్యేల పరిస్థితి కూడా ఇదే.. టిక్కెట్ లేదనడంతో ముఖం చూపలేకపోతున్నారు. సిఎం జగన్ తన ప్రసంగంలో రాజకీయ అస్పష్టతలకు తెర దించుతారా? లేదా? అనేదీ చూడాలి.

తవనం చెంచయ్య

ఆశయసాధనకు కృషి చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

మత ఘర్షణలు జరిగినప్పుడు ఘర్షణ నివారణకు అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను సంప్రదించి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేశారని తెలిపారు. పేదలకు భూమి పంచాలని భూ పోరాటాలు నిర్వహించారని చెప్పారు. వ్యవసాయ కూలీలకు వేతనాలు పెరిగేలా అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించారని వివరించారు. చెంచయ్య పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజాసమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య మాట్లాడుతూ చెంచయ్య ప్రజా పోరాటాలు నిర్వహించి.. జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేశారని తెలిపారు. పేదలకు అండగా పోరాటాలు నిర్వహించారని, వ్యవసాయ కూలీలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారని చెప్పారు. చెంచయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ఆయన లక్ష్యాల సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు తోట తిరుపతిరావు, కె రమాదేవి, పి కల్పన, వి బాలకోటయ్య, కాలం సుబ్బారావు, గంటనపల్లి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, పార్టీ నాయకులు ఎంఎల్‌వి ప్రసాదరావు, సువర్ణరాజు, గంధం నరసయ్య, సూదన గుంట నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ఎప్పుడిస్తారో?

(మొదటిపేజీ తరువాయి)

లబ్దిదారుల కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇళ్ల పంపిణీకి ఎన్నో గడువులు పెట్టిన ప్రభుత్వం ఏ ఒక్క గడువులోనూ గృహప్రవేశాలు జరిపించలేదు. 4128 మందికి సేల్ అగ్రిమెంట్లు చేసి రిజిస్ట్రేషన్ చేశారు. 300 చదరపు అడుగుల ఇళ్లను రూ.1 కే పేదలకు ఇస్తానని వైసిపి ప్రభుత్వం చెప్పింది. 300 చదరపు అడుగుల్లో రూ.1కే ఇల్లు చింతల, కొప్పోలు రెండు ప్రాంతాలలో కలిపి 2544 మంది ఉన్నారు. ప్రభుత్వం ఉచితంగానే వీరికి ఇంటి మీద హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంతో వీరంతా ఎంతో ఆశగా ఇళ్ల అప్పగింత కోసం ఎదురు చూస్తున్నారు. 4128 మంది లబ్దిదారుల్లో ఉచిత లబ్దిదారులు 2544 మందిని మినహాయిస్తే మిగిలిన 1544 మందికి అధికారులు ఇళ్ల నిర్మాణాల కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేయించి, గ్రౌండింగ్ చేయించారు. దీంతో వారు ప్రభుత్వం ఇళ్లు అప్పగించకపోయినా ప్రతినెలా బ్యాంకులకు కిస్తీలు కట్టాల్సి వస్తోంది. ఇళ్లు చేతికి ఇవ్వకుండా కిస్తీలు కట్టాల్సిరావడంతో వారంతా లబోదిబోమంటున్నారు.

కట్టిన డబ్బులు తిరిగిస్తారని ఎదురుచూపులు..

15,958 మంది నుంచి జిప్లస్3 గృహాల కోసం మూడు కేటగిరిల్లో రూ.27.48 కోట్లు మొదటి విడతగా ప్రజల నుంచి సేకరించారు. ఇందులో టిడ్కోకు రూ.23.25 కోట్లు బదలాయించారు. 4128 మంది లబ్దిదారులను మినహాయిస్తే 11,830 మందికి డబ్బులు తిరిగి చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకు వివిధ విడతల్లో రూ.9.3 కోట్లు ప్రజలకు తిరిగి చెల్లించారు. మరో రూ.13.89 కోట్లు ఇంకా చెల్లించాల్సి ఉంది. ఇటీవల మరో రూ.3 కోట్ల వరకు ప్రభుత్వం నుంచి డబ్బులు తిరిగి వచ్చాయి. సుమారు రూ.10 కోట్లు ప్రజా ధనం టిడ్కో వద్దనే ఉండిపోయింది. ఈ డబ్బులు తిరిగి ఇప్పించాలని లబ్దిదారులు మున్సిపల్ కార్యాలయం చుట్టూ రోజు తిరుగుతున్నారు. ఇళ్లు వస్తుందనే ఆశతో అప్పుచేసి తెచ్చి డిపాజిట్ కట్టిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

ఐదేళ్లలో సమగ్ర సమీక్ష శూన్యం...

వైసిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయంలో రివర్స్ టెండరింగ్‌కు వెళ్లిన తరువాత ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఎప్పుడు కూడా ఈ ఇళ్ల నిర్మాణాలమీద సమగ్ర సమీక్ష లేదు. కలెక్టర్ సమావేశాలు పెట్టినా ఇళ్ల నిర్మాణాల విషయంలో పురోగతి లేదు. నిర్మాణ సంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బు చెల్లించక పోవడమే ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో లేకపోవడానికి కారణమని సమాచారం.

సిఎం హామీ మీద ఆశలు..

ఈ నేపథ్యంలో ఇళ్ల పట్టాల పంపిణీకి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఒంగోలు వస్తున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ సందర్భంగా ఎన్.అగ్రహారం వద్ద భారీ సభ నిర్వహించనున్నారు. అక్కడ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి సిఎం మాట్లాడనున్నారు. టిడ్కో ఇళ్ల మీద కూడా ముఖ్యమంత్రి ఏదైనా ప్రకటన చేస్తారని, నిర్దిష్టమైన హామీ ఏదైనా ఇస్తారని టిడ్కో గృహ లబ్దిదారులు ఎదురుచూస్తున్నారు. లబ్దిదారులుగా వీరు చింతల, కొప్పోలు లేఅవుట్ స్థలాలలో 4128 మందే అయినప్పటికీ ఇంటికి నలుగురైదుగురు చొప్పున లెక్కించినా దాదాపు 20 వేలమంది సొంతింటి కలగా చూడొచ్చు.

ఎమ్మెల్సీ చిరంజీవిని సన్మానించిన విజయ్‌కుమార్



ప్రజాశక్తి-సంతనూతలపాడు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావును ఒంగోలులో సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జి బిఎన్ విజయకుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 415/2023
ఇన్
ఓ.ఎస్. 25/2023

నెలకుర్తి రాజేశ్వరి, భర్త: వెంకటరమణ, 46 సం॥, హిందూ, గృహిణి, నివాసం: డోర్ నెం: 2-49/ఎ, బ్రహ్మంగారి వీధి, కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.. పిటీషనర్/వాది

వర్సెస్

అయ్యపరాజు రాజేంద్రకుమార్,
మరియు ఆరుగురు ఇతరులు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
1వ, రెస్పాండెంట్/1వ ప్రతివాది
అయ్యపరాజు రాజేంద్రకుమార్
తండ్రి: లేట్ చలపతిరావు, 46 సం॥, హిందూ, వ్యాపారం, నివాసం: కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావాను పై కోర్టు నందు రెస్పాండెంట్స్/ప్రతివాదులు పైన పిటీషనర్/వాది దావా షెడ్యూల్ ఆస్తిని గూర్చి స్పెసిఫిక్ ఫర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ డేటెడ్ 15-02-2022 కోరుతూ మరియు నీవు ఇతరుల పేరున అనగా (రెస్పాండెంట్స్ 2 నుండి 7లకు) తేదీ: 05-01-2023న అక్రమంగా రిజిష్టర్ దస్తావేజులు వ్రాసి ఇచ్చినందున సదరు రిజిష్టర్ దస్తావేజులు రద్దుపరచమని కోరుతూ దావా షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము చేయకుండా ఇన్జంక్షన్ పిటీషన్ దాఖలు చేసి అనేక పర్యాయములు నీకు అనేకమార్లు నోటీసులు పంపినప్పటికీ నీవు తీసుకొనకుండా కావాలని బుద్ధి పూర్వకంగా ఉపేక్షించినందున కోర్టు వారు పేపరు ద్వారా నోటీసు జారీ చేసినందున నీకు తెలియజేయడమైనది. కావున పై కోర్టు వారి ఎదుట తేదీ: 29-02-2024 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలియజేసుకోగలరు. లేని యెడల నీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 29-02-2024

శ్రీ కె.శ్రీనివాస్
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం
సెల్: **6303654394.**

మహారాజశ్రీ మార్కాపురం అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

జిడబ్ల్యుఓపి 3/2024

యేల్చూరి గౌరి, భర్త: లేట్ నాగేశ్వరరావు, హిందూ, టైలర్, డోర్ నెం: 6-90, అప్‌స్టైర్, నాయుడు బజార్, 6వ వార్డు, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా .... పిటీషనర్

మైనర్ వార్డ్స్:
1) యేల్చూరి వెంకటసాయి నాగ తేజస్వి
తండ్రి: లేట్ నాగేశ్వరరావు, స్టూడెంట్,
వయసు: 15 సం॥,
2) యేల్చూరి వెంకట సాయి నాగ మోహిత్,
తండ్రి: లేట్ నాగేశ్వరరావు,
వయసు: 13 సం॥, స్టూడెంట్
1,2 నివాసం: డోర్ నెం: 6-90, అప్‌స్టైర్, నాయుడు బజారు, 6వ వార్డు, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.

వర్సెస్

నిల్ ...... రెస్పాండెంట్స్

పై కేసు నందు పిటీషనరు అయిన యేల్చూరి గౌరి తన పిల్లలు 1) యేల్చూరి వెంకటసాయి నాగ తేజస్వి, 2) యేల్చూరి వెంకట సాయి నాగ మోహిత్ అను వారు మైనర్లు అయినందున వారికి గార్డియన్‌గా నియమించి పై నెంబరు జిడబ్ల్యుఓపిలోని మైనర్ల ఆస్తులను మైనరు వార్డులు అయిన యేల్చూరివెంకటసాయి నాగ తేజస్వి, యేల్చూరి వెంకటసాయి నాగ మోహిత్‌ల చదువు కోసం మరియు వారి భవిష్యత్ కోసం పిటీషనరు షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు అనుమతి కోరుతూ పిటీషనరు పై నెంబరు జిడబ్ల్యుఓపిని దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు 26-03-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా మార్కాపురం సబ్ డి. మార్కాపురం మండలం, మార్కాపురం మున్సిపాలిటీ సర్వే నెంబరు 924/1లో విస్తీర్ణం ఎ॥ 0.29 సెంట్లు. సర్వే నెంబరు 924/2లో విస్తీర్ణం ఎ॥ 0-32 సెంట్లు మరియు సర్వే నెంబరు 924/3లో విస్తీర్ణం ఎ॥ 0-67 సెంట్లు. వెరసి మొత్తం విస్తీర్ణం ఎ॥ 1.28 సెంట్లు ప్లాట్లుగా విభజించి వివిఆర్ పేరుగల టౌన్‌షిప్ నందు ప్లాటు నెంబరు 72, విస్తీర్ణం 184.16 చ.గజములు గల ఖాళీ స్థలము.

హద్దులు :
తూర్పు : పేరూరి కళ్యాణి తాలూకు ప్లాటు నెం: 73.
దక్షిణం : పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు స్థలం
పడమర : పోరెడ్డి వెంకటేశ్వరరెడ్డి స్థలం
ఉత్తరం : 30 అడుగుల వెడల్పుగల రోడ్డు

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-03-2024

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పర్చూరు

OS No : 159/2023

Between:-
పట్టిగుంట శ్రీనివాసరెడ్డి ......వాది
Vs
ఎనికపల్లి రామ కోటేశ్వరరావు ..... ప్రతివాది
S/o కోటయ్య R/O కుర్రపాలెం,
పర్చూరు మండలం, బాపట్ల జిల్లా

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.01-03-2024 ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ :01-03-2024

ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు.

పబ్లిక్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ. 13/18 ఇ.పి. 27/2018
ఓ.ఎస్. 249/2014

పల్లె శ్రీనివాసరెడ్డి .... డి.హెచ్.ఆర్

వర్సెస్

1) మట్టిమళ్ల ఆశీర్వాదం
2) మట్టిమళ్ల మరియమ్మ
3) మట్టిమళ్ల రవికుమార్
4) మట్టిమళ్ల రమేష్
5) మట్టిమళ్ల రమాదేవి
అందరి నివాసం: 8వ వార్డు,
కేరాఫ్: నరసింహాస్వామి, గుడిమెట్ల
గిద్దలూరు గ్రామం మరియు మండలం ... జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి.లో 2 మరియు 5వ జె.డి.ఆర్‌లకు హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపినను జారీ కానందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం 01-03-2024వ తేదీన ఉన్నది. కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీ హాజరు కొరకు పేపర్ పబ్లికేషన్ వేయటం జరిగింది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట మీరు హాజరు అయి మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 01-03-2024

ఆకుల ఉషశ్రీ
అడ్వకేట్, మార్కాపురం

Corrigendum to Tender Notice Vide
R.C No:-182/2024-D3 dt 20-02-2024.

S.No.	Published Content in Tender notification dt 20-02-2024	Content to be modified and read as
1	Submission date of sealed quotation is up to 3.00 P.M on 05-03-2024	Submission date of sealed quotations is up to 3.00 PM on 01-03-2024
2	Opening date of sealed quotation is at 4.00 P.M on 06-03-2024	Opening date of sealed quotations is at 4.00 P.M on 01-03-2024
3	NOT mentioned about Earnest Money Deposit (EMD) to be paid along with sealed quotation.	2.5% amount on Upset price for material requires on poling day i.e equivalent to Rs 55,000/- to be paid in the form of Crossed DD drawn favoring Joint Collector/Chairman District Purchase Committee on any nationalized bank along with the sealed quotation

The Crossed DD drawn favoring Joint Collector/Chairman District Purchase Committee shall be placed in one sealed envelop (1) and Bid quotation in another sealed cover (2) duly placing both sealed covers in big sealed envelop (3) without any scratches. The sealed envelop shall be Dropped in the Tender Box placed in the chambers of Administrative Officer, District Collectorate Office, Bapatla

The sealed cover (3) shall be inscribed with title "Quotation for supply of material requires on polling day" invariably for identification.

JOINT COLLECTOR/CHAIRMAN,
District Purchase Committee,
BAPATLA.

ప్రజాశక్తి 3
శుక్రవారం 23 ఫిబ్రవరి 2024

చేపల వేటకెళ్లి మత్స్యకారుడు మృతి

- మృతుడి కుటుంబసభ్యులకు మంత్రి సురేష్ పరామర్శ

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్రంలో చేపల వేటాడే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం వద్ద సముద్రంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ఊళ్లపాలెం పాలెం పంచాయతీ పరిధిలోని దేవళం పల్లెపాలెంకు చెందిన కన్నా వెంకటేశ్వర్లు(57) అనే మత్స్యకారుడు శింగోతు శ్రీను, తంబు శ్రీను, నాగరాజు అనే వారితో కలిసి గురువారం తెల్లవారుజామున సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. చేపల కోసం వల విరుసుతున్న సమయంలో పెద్ద ఎత్తున గాలి వచ్చింది. ఆ గాలికి తాళలేక వెంకటేశ్వర్లు నీటిలో పడిపోయాడు. ప్రక్కనే ఉన్న మత్స్యకారులు వెంకటేశ్వర్లును కాపాడే ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. వెంకటేశ్వర్లు నీటమునిగి మృతిచెందాడు. ఈ విషయం గురించి తోటి మత్స్యకారులు మృతుడి కుటుంబ సభ్యులు


మృతదేహాన్ని సందర్శిస్తున్న మంత్రి సురేష్

సమాచారం అందించారు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని బోటులో ఊళ్ల పాలెం ఒడ్డుకు తీసుకొచ్చారు. ఈ విషయం గురించి వైసిపి నాయకుడు పాకనాటి సుబ్బారెడ్డి రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న మంత్రి సురేష్ సముద్రం ఒడ్డుకు వచ్చి వెంకటేశ్వర్లు మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి భార్యకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్‌పి పరమేశ్వర్ రెడ్డి, మత్స్య శాఖ జెడి చంద్రశేఖర్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొనేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి వెంట వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర నాయకులు శీలం రాము, గొల్లపోతు గోవర్ధన్, కొక్కిలిగడ్డ హనుమంతరావు తదితరులు ఉన్నారు.

టిడిపి నాయకుల నివాళి

సముద్రంలో వేట వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందిన శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం పంచాయతీ పరిధిలోని దేవళం పల్లె పాలెంకు చెందిన మత్స్యకారుడు కన్నావెంకటేశ్వర్లు మృతదేహాన్ని టిటిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను టిడిపి నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిడిపి వేల్పుల సింగయ్య, మించల బ్రహ్మయ్య, చీమకుర్తి కష్ణ, బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, గొల్లపోతు బాలకోటమ్మ, నూతలపాటి కష్ణ చైతన్య, గొల్లపోతు నాగరాజు ఉన్నారు.

కార్మికుడు మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

క్రేన్ గొళ్లెం విరిగి పడిన ఘటనలో ఓ కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లోని రివరాక్స్ గ్రానైట్ కంపెనీలో గురువారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో దొడ్డవరం గ్రామానికి చెందిన నూతలపాటి అశోక్ (30) మృతిచెందాడు.ఫ్యాక్టరీలో గ్రానైట్ రాళ్ల లోడింగ్ చేస్తుండగా క్రేన్‌కు సంబంధించిన గొళ్లెం విరగడంతో గ్రానైట్ స్లాబ్ బాక్స్ మీద పడటంతో అశోక్ తీవ్రంగా గాయపడ్డాడు. రిమ్స్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి-దర్శి

మహిళలు చిరుధాన్యాలతో పోషక పదార్థాలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయించి ఆర్థికంగా ఎదగాలని స్థానిక కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. మహిళలకు చిరుధాన్యాల పోషక విలువలు, పదార్థాల గురించి గృహవిజ్ఞాన శాస్త్రవేత్త టి.మానస, విస్తరణ శాస్త్రవేత్త ఎం.ఉష గురువారం అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం ఎస్‌సి సబ్ ప్లాన్ నిధుల ద్వారా వచ్చిన దోసె, రవ్వ, పిండి మిల్లులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఎస్‌టి మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు

ప్రజాశక్తి -కొండపి

మండల పరిధిలోని పెదకండ్లగుంట గ్రామంలో సిమెంట్ రోడ్డును వెడల్పు చేసేందుకు రూ.97లక్షలు మంజూరైనట్లు గ్రామ వైసిపి నాయకులు తెలిపారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదిమూలపు సురేష్ చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన కెరీర్ గైడెన్స్ విద్యార్థులకు ఎంతోగాలో ఉపయోగ పడుతుందని ఎంఇఒ-2 రాజాల కొండారెడ్డి తెలిపారు. మండలంలోని డిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పదో తరగతి పూర్తి అయిన తర్వాత విద్యార్థులకు అందుబాటులో ఉండే కోర్సుల గురించి వివరించారు. ఇంటర్మీడియట్ తోపాటు ఒకేషనల్ వత్తి విద్యా కోర్సులు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా.నోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముళ్ల చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రైతులు పొలాలు, పంట కాలువలుకు వెళ్లేందుకు సరైన దారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డి దృష్టి తీసుకెళ్లారు. దీంతో స్పందించి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు రాఘవ రెడ్డి తమ సొంత నిధులతో జెసిబితో పంటపొలాలు, కాలువలుకు వెళ్లే రహదారులకు మరమ్మతులు చేయించారు. రహదారి వెంబండి ముళ్లచెట్లు, పిచ్చి మొక్కలు తీయించి శుభ్రం చేయించారు. పాకల, ఉల్లపాలెం, సోమరాజు పల్లి, కలికివాయి గ్రామాల్లోని చెరువులు, పంట కాలువలుల్లో జంగిల్ క్లియరెన్స్ చేయించారు. ఈ సందర్భంగా మాగుంటకు పలువురు అభినందనలు తెలిపారు.

ఇంటి వద్దే రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి -కనిగిరి

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకంలో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు కనిగిరి మున్సిపాలిటీ 11వ వార్డు సచివాలయం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయంకు రాలేని పరిస్థితిలో ఉన్న పైడిమర్రి లక్ష్మి దేవి ఇంటికి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి సచివాలయం సిబ్బందిని గురువారం వెంట పెట్టుకొని వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్కడే పూర్తి చేశారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందనితెలిపారు.ఇంటి వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయించిన పులి శాంతినివార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ లక్ష్మి, వెల్ఫేర్ సెక్రటరీ అశోక్, విఆర్ఒ నిర్మల,వాలంటీరు పద్మ పాల్గొన్నారు.

రైతు మృతికి కారకులైన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

హర్యానాలో బిజెపి ప్రభుత్వ క్రూరత్వానికి శుభకరణసింగ్ అనే యువరైతు మరణించడం బాధాకరమని, అందుకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.ప్రసాద్ డిమాండ్ చేశారు. హర్యానాలో రైతులపై కాల్పులు జరిపించి ఓ రైతు మరణానికి కారణమైన కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కె.వి ప్రసాద్ మాట్లాడుతూ హర్యానా ప్రభుత్వం రైతు ఉద్యమంపై ఉక్కు పాదం మోపిందన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రక్తసిక్తం చేసిందని మండిపడ్డారు. రైతు సంఘం మండల నాయకులు కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ కనీస మద్దతు ధర చట్టం కోసం రైతులు ఉద్యమించగా వారిపై బుల్లెట్లు, టియర్ గ్యాస్ ఫిరంగులతో విరుచుకుపడడాన్ని



నిరసన తెలుపుతున్న నాయకులు

తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, పావులూరి అంజయ్య, టివి. శేషయ్య, నాగండ్ల వెంకటేశ్వర్లు, వెంకట్రామిరెడ్డి, కాసిం, సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, రావి ఆంజనేయులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-దర్శి


మండల పరిధిలోని లింగన్నపాలెం గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్‌రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన రూ.60 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే, దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు బండి గోపాల్ పాల్గొన్నారు.బూచేపల్లి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార సొసైటీ సభ్యులు శివప్రసాద్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. మత్స్యకార సొసైటీ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బూచేపల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నా౦


సహాయనిధి చెక్కు అందజేస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

చిన్నముసలయ్యకు డాక్టర్ ఉగ్ర నివాళి

పజాశక్తి-సిఎస్‌పురం

మండల కేంద్రమైన సిఎస్‌పురంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు సంగిశెట్టి చిన్నముసలయ్య దశదిన కర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని చిన్నముసలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న ముసలయ్యకు నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, కె.వెంకటకొండయ్య, షాను, ధనికుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-దర్శి

దర్శి కేజీబీవీలో పది, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని డిసిడిఒ ఎం.ప్రమోద తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలను గురువారం సందర్శించారు. ఈసందర్భంగా పది, ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు తరగతులు చెప్పి ప్రేరణ కల్పించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలోని సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.అరుణ పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటన

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం వద్ద విద్యుత్ సమస్య లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోయిలంపాడు సర్పంచి షేక్ ఖాదరిబి బుజ్జి కోరారు.కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో దేవస్థానం వద్ద 63 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. 20 విద్యుత్ స్తంభాలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎఇ మోహన్‌రెడ్డి, విద్యుత్‌శాఖ, దేవస్థానం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకల్లో విగ్నేష్ రెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్‌లో సింగంశెట్టి శేషయ్య గురువారం నూతన ప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తనయుడు విగ్నేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కాలేషా, షేక్ రబ్బాని, షేక్ పటాన్ ఖాదర్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్ వద్ద ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

నోటీసుకు ఏలూరి వివరణ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే వైసిపి ప్రభుత్వం పోలీస్ కేసులతో టిడిపి కార్యకర్తలను, నాయకులను భయభ్రాంతులకు గురిచేయడానికి కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. పోలీసులు ఇచ్చిన 41-ఎ (1) నోటీసుకు వివరణ ఇచ్చేందుకు స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ ఎస్‌వి రాజశేఖరరెడ్డిని కలిసి తనపై మైనింగ్ అధికారులు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై ఏలూరి వివరణ ఇచ్చినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం పతనమవటం ఖాయమని అన్నారు.



బిఎల్ఓలతో సమీక్షా సమావేశంలో తహశీల్దారు ప్రమీల

బిఎల్‌ఓలతో సమీక్ష

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బిఎల్ఓలు, సూపర్వైజర్లతో తహశీల్దారు ఎం ప్రమీల గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ క్లైములు నిర్ణీత సమయంలో విచారణ చేసి సమర్పించాలని ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్, కలెక్టర్ ఆదేశాలను అనుసరించి అన్ని పోలింగ్ స్టేషన్లలో ర్యాంపు, వాటర్, టాయిలెట్ సౌకర్యాలు పరిశీలించాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. బిఎల్ఓల సందేహాలకు సూచనలు చేశారు.



గూడవల్లిలో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపి విజయానికి కృషి చేయాలని ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ కోరారు. మండలంలోని గూడవల్లి గ్రామంలో టిడిపి నూతన కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేస్తూ రాబోయే కీలకమైన రోజుల్లో కీలకంగా వ్యవహరించాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలను తిప్పి కొట్టాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, టిడిపి నాయకులు కుమారస్వామి, పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు, సురేంద్ర, శంకర్ బాబు పాల్గొన్నారు.

నాగండ్లలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని నాగండ్లలో నేత్రదానం చేశారు. గ్రామానికి చెందిన చెరుకూరి కమలమ్మ (72) మృతి చెందగా నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. రోటరీ అవయవదాన కమిటి సభ్యుల సమాచారం ఇచ్చారు. గుంటూరు శంకర కంటి వైద్యశాల బృందం నాగండ్ల వచ్చి కార్నియాలు సేకరించారు. రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు కమలమ్మ భర్త వెంకటేశ్వర్లు, కుమారుడు సాంబశివరావు, కుమార్తెలు మామిళ్ళపల్లి అన్నపూర్ణ, కన్యాకుమారి, ఈదర పద్మావతి, చిలుకూరి నిర్మలాదేవి, బొడ్డు సామ్రాజ్యంలను, జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్‌రావు, రోటరీక్లబ్ అధ్యక్ష, కోశాధికారులు కరి కమలేశ్వరరావు, చుండి సాంబశివరావు అభినందించారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం



సంతమాగులూరులో వాలంటీర్లను సత్కరిస్తున్న హనిమిరెడ్డి



చీరాలలో మాట్లాడుతున్న వైసిపి ఇంచార్జి వెంకటేష్ బాబు



బాపట్ల ఉత్తమ వాలంటీర్లతో కోన రఘుపతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని వైసీపీ ఇంచార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ డి కాశయ్య అధ్యక్షతన జరిగిన "వాలంటీర్లకు వందనం" సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందిస్తున్న వాలంటరీ సేవలు అద్భుతం అన్నారు. రాబోయే కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి వాలంటీర్లు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈనెల 27న అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగే జాబ్ మేళాలో ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. అనంతరం ఐదుగురు వాలంటీర్లకు సేవా రత్న పురస్కా రాలు అందజేశారు. 318 మంది వాలంటీర్లకు సేవామిత్రా పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పాత మాగులూరు ఎస్సీ కాలనీకి చెందిన జిర్రా సుబ్బారావుకి సిఎం సహాయ నిధి కింద రూ.60వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, డూమా పిడి బొంతా అర్జు నరావు, తహశీల్దారు టి ప్రశాంతి, ఎపిఎం దుడ్డు మస్తాన రావు, చింతా రామారావు, బొల్లినేని రామకృష్ణ, విప్పల ముసలారెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, బండి కోటిరెడ్డి, పి ఓబుల్ రెడ్డి, రాజ్ కుమార్, కిన్నెర ఏసుబాబు పాల్గొన్నారు.

వేటపాలెం : క్షేత్రస్థాయిలో వాలంటీర్ల సేవలు కొనియాడ తగినవని చీరాల వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వాలంటీర్లకు వందనం సేవ మిత్ర-సేవ రత్న-సేవ వజ్ర అవార్డులను గురువారం అందజేశారు. గడప గడప కార్యక్రమంలో వాలంటీర్లు తనకు అందించిన సహాయ, సహకారాలను గుర్తుంచు కుంటారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఇదే సహాయ సహకారాలు అందించి మరోసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వేటపాలెం3 సచివాలయ వాలంటీరు భాషవిడ్ విజ్ఞప్తి మేరకు వాకా ఈశ్వరమ్మ అందించిన వాటర్ కూలర్‌ను వెంకటేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, పులి వెంకటేశ్వర్లు, ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, ఆవుల అశోక్, అందే కృష్ణ, కట్టా గంగయ్య, జంగిలి రామారావు, కట్టా జార్జ్ సామ్యూల్, కర్ణ లక్షరావు, నంగు ప్రభాకరరెడ్డి, జిడుగు మస్తాన్, ఆవుల కొండలు, షేక్ కజ్జీ, బుర్ల శివ, పులి హరికృష్ణ, కర్ర వెంకటేశ్వర్లు, కె విజయ్, ఎంపీడీఓ రూతుమ్మ, ఎఒ కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

చీరాల : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందిస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలోని ఓఐటీలో వాలంటీర్లకు వందనం సభ నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు అందిస్తున్న సేవలను గుర్తించి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్లకు అవార్డులు ప్రకటించారని తెలిపారు. ఉత్తమ వాలంటీర్లుగా సేవలందిస్తున్న వారిని అభినందించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు అసాది అంకాళరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, నల్లబోతుల రాజ్ కుమార్, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళికృష్ణ, పృథ్వీ ధనుంజయ, బిట్రా శ్రీనివాసరావు, ఎరిపిల్లి రమణ, పర్వతనేని శ్రీనివాసరావు, చిన్ని లీలధర్, శీలం వేంకటేశ్వరమ్మ, మేడిపోయిన రత్నారెడ్డి, గుంటూరు వెంకట సుబ్బారావు, దివి జయరాం, పిక్కి నారాయణ, అక్కల శ్రీనివాస్ రెడ్డి, మచ్చ సువార్త, మారుబోయిన ప్రేమ్ చంద్ రెడ్డి, పిట్టు పోలయ్య, గోలి నాగరాజు, బక్కా శ్రీనివాసరెడ్డి, కావూరి బలకోటిరెడ్డి, బక్కా అద్దంకిరెడ్డి, షేక్ మస్తాన్, తేళ్ల మోషే, గుమ్మడి చిన్నబాబు, తేళ్ల రాంబాబు, ఎంపిడిఓ శోభారాణి పాల్గొన్నారు.

వేమూరు : వాలెంటీర్లకు వందనం అభినందన సభ స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించారు. సభలో వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను బద్దిదారుల ఇళ్లకు చేర్చడంలో వాలంటీర్ల సేవలు అభినందనీయమని అన్నారు. ఉత్తమ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జాలాది రూబేను, చుండూరు సర్పంచ్ ఉయ్యూరి అప్పిరెడ్డి, గాదే శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కారంచేడు : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ల సేవలు దేశానికి ఆదర్శమని ఎంపిపి నీరు కట్టు వాసు బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వాలంటీర్ల సన్మాన సభలో ఆయన మాట్లాడారు. సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ తెచ్చారని అన్నారు. కారంచేడు 1, 2, 3వాలంటీర్లకు, ఆదిపూడి, కుంకలమర్రు సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్లకు ఐదుగురికి సేవా రత్న ప్రశంసా పత్రాలు, వివిధ గ్రామాల్లో ఉన్న 79మందికి సేవ మిత్ర ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ యార్లగడ్డ రజిని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, ఎంపీడీఒ బాబురావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్, ఎల్‌కె కృష్ణ పాల్గొన్నారు.

బాపట్ల : జగనన్న ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వాలంటీర్లు అందించే సేవలు అభినందనీయమని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయానికి ప్రజల్లో అనూహ స్పందన లభిస్తోందన్నారు. ఉత్తమ వాలంటీర్లను సత్కరించారు. అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి విజయ శేఖర్, ఈఓఆర్డి పులి శరత్ బాబు, నాయకులు కోకి రాఘవరెడ్డి, యజరయ్య పాల్గొన్నారు.



వేటపాలెంలో వాలంటీర్లను సన్మానిస్తున్న కరణం వెంకటేష్



కారంచేడులో సన్మానిస్తున్న ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు



వేమూరులో వాలంటీర్లను సన్మానిస్తున్న అశోక్‌బాబు

ఓటు హక్కు అందరి బాధ్యత

ప్రజాశక్తి - చీరాల



పోస్టర్ ఆవివిష్కరిస్తున్న గౌరీ అమర్నాథ్

ఓటు హక్కును నూతనంగా పొందిన ప్రతి ఒక్కరు వినియోగించుకొని వైసీపీని ఇంటికి సాగనంపాలని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య తనయుడు గౌరీ అమర్నాథ్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలన్న, నిరుద్యోగులకు అవకాశాలు రావాలన్నా టిడిపి అధికారంలోకి రావాలని అన్నారు. నూతన ఓట్లు పొందిన యువత టిడిపి వైపు చైతన్యపరిచే దిశగా నాయకులను నియమించినట్లు తెలిపారు. తనతోపాటు లావేటి శ్రీనివాస తేజ, వెంగళ భరత్ నియమితులైనట్లు తెలిపారు. వారియర్స్‌గా కర్పూరపు సుబ్బలక్ష్మి, ఫర్వాణ షేక్, విన్నకోట జగదీష్, అవ్వారు తారక్, వెలిది అమర్, నాసిక ఆనంద్ నియమితులయ్యారని తెలిపారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొవ్వ శరత్, కొమ్ము రవీంద్ర, కౌత్రపు జనార్ధనరావు, గంజి పురుషోత్తం, కొమ్మనబోయిన రజిని, శ్రీహరి, షేక్ మొహిద్దిన్, పృథ్వి సాంబశివరావు, పఠాన్ ఆయుబ్, గోసాల శ్రీను, పృథ్వి సాంబశివరావు, చౌడేపల్లి రాంబాబు, పృథ్వి రామారావు, భువనగిరి గురునారాయణ, పోస హరిబాబు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



ఎయిడ్స్‌పై కళారూపాలు ప్రదర్శిస్తున్న దృశ్యం

హెచ్‌ఐవి, ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో గాయత్రీ కల్చరల్ సొసైటీ బృందంచే గురువారం స్థానిక స్టేట్ బ్యాంకు సెంటర్లో జానపద కళా జాతా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎడ్లూరి మహేష్ మాట్లాడుతూ విచ్చల విడి శృంగారం వల్ల కలిగే నష్టాలు, వచ్చే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన లేక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రాణంతక సుఖ వ్యాధులు ప్రబల కుండా ప్రజలను చైతన్య పర్చాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలపై ఉందని అన్నారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ ఉన్న బాధితులతో శృంగారం చేస్తేనే ఎయిడ్స్ వ్యాధి సోకుతుందని తెలిపారు. వారితో కలిసి జీవించిన వారికి హెచ్‌ఐవి, ఎయిడ్స్ సోకుతుందనే అపోహను ప్రతి ఒక్కరు విడనాడాలని కోరారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించకూడదని తెలిపారు. వారి పట్ల ప్రేమ, ఆదరణ కలిగి వారికి ఆత్మస్థైర్యం కలిగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో కళాజాత టీమ్ ఇంచార్జి నాగరాజు, కౌన్సిలర్ ఎస్ శ్రీనివాసరావు, హెల్ప్ ఎఎంఎం రాధ, ఓఆర్‌డబ్ల్యూ కంద్రాతి దుర్గ, పిఈలు సల్మా, ప్రమీల, రూతు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేష్

ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో గురువారం ఏపి అంగన్‌వాడీ ఒంగోలు అర్బన్ ప్రాజెక్ట్ మహాసభ గురువారం జరిగింది. మహాసభను ప్రారంభించిన ఎం.రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ నిధులు దుర్వినియోగం చేస్తూ బడ్జెట్ కేటాయింపులలో చిన్న చూపు చూస్తోందన్నారు. స్కీమ్‌లలో వర్కర్స్‌గా అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్‌లో ఎక్కువ మంది మహిళలు ఉన్నారన్నారు. వీరికి గౌరవ వేతనాలతో పేరుతో కనీస వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలు అవలంబించకుండా అతి తక్కువ వేతనాలు ఇచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలను వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభలకు సిహెచ్ జ్యోతి, పివి సుబ్బమ్మ, ఏ పద్మ, ఎ సంధ్యారాణి అధ్యక్షత వహించారు. మహాసభలో జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ 42 రోజులకి సమ్మె కాలపు వేతనాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి పి.ప్రశాంత్ కుమారి, శ్రామిక మహిళ జిల్లా నాయకులు పి.కల్పన, సిఐటియు ఒంగోలు అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రాంబాబు, టి మహేష్, యూనియన్ గౌరవాధ్యక్షులు దామా శ్రీనివాసులు, కొత్తపట్నం మండల కార్యదర్శి స్వామిరెడ్డి, నాయకులు శ్రీదేవి, శోభారాణి, మహలక్ష్మి, నిర్మల, దేవి, బుజ్జమ్మ, కపమ్మ, నాగలక్ష్మి, సుస్మిత పాల్గొన్నారు.

సద్దుమణిగిన 'మార్కాపురం ఎంపిపి' వివాదం

- 'అన్నా' జోక్యంతో 'అరుణ' రాజీనామా..!
- కొత్త ఎంపిపిగా బాధ్యతలు చేపట్టనున్న బండి లక్ష్మీదేవి



అరుణ (ఫైల్)

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

వివాదంగా మారిన మార్కాపురం ఎంపిపి పీఠం సమస్యను ఇటీవల కాలంలో మార్కాపురం నూతన వైసిపి సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన అన్నా రాంబాబు పరిష్కరించారు. మార్కాపురం ఎంపిపి ఓసి (జనరల్) రావడంతో ఎంపిపి పీఠం కోసం మండలంలో గట్టి పట్టు ఉన్న బండి లక్ష్మీదేవి, పొరెడ్డి అరుణకు చెందిన రెండు గ్రూపులు అప్పట్లో పోటీ పడ్డాయి. తమకు అంటే తమకు ఎంపిపి పదవి కావాలంటూ పట్టుబట్టారు. మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు నూతన సమన్వయకర్త కె.నాగార్జునరెడ్డి రెండు గ్రూపులను కూర్చొబెట్టి సమస్యను సున్నితంగా పరిష్కరించి.. రెండున్నర సంవత్సరాలు ఒకరికి.. మిగిలిన రెండున్నర సంవత్సరాలు మరొకరికి కేటాయించారు. ముందుగా రెండున్నర సంవత్సరాల ఒప్పందం ప్రకారం 2021 సెప్టెంబర్ 21న పొరెడ్డి అరుణ ఎంపిపి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆమె ఎంపిపిగా 29 నెలల పాటు కొనసాగారు. ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాల కాలపరిమితి ముగిసిన వెంటనే పొరెడ్డి అరుణ తన పదవికి రాజీనామా చేయాల్సి ఉంది. కానీ వివిధ రకాల రీత్యా ఆమె తన పదవికి రాజీనామా చేయలేదు. దీంతో ప్రత్యర్థి వర్గమైన బండి లక్ష్మీదేవి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గడువు ముగియడంతో తాను అవకాశం కల్పించాలని పార్టీ పెద్ద ఎదుట లక్ష్మీదేవి గ్రూపు వాపోయినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఐదేళ్ల పాటు అరుణ ఎంపిపి పదవిలో కొనసాగుతారనే చర్చ మండలవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యాపించడంతో బండి లక్ష్మీదేవి గ్రూపునకు మద్దతుగా మండలవ్యాప్తంగా బలమైన వర్గం ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీ కార్యకలాపాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈ క్రమంలో జరిగిన సమన్వయకర్త మార్పుల్లో భాగంగా మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరుకు, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురానికి పంపిస్తూ.. వైసిపి అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో మార్కాపురానికి చేరుకున్న అన్నా రాంబాబు ఇటీవల కాలంలో ఆ పార్టీ మండలస్థాయి నాయకులతో అత్మీయ సమావేశం ఏర్పాటు చేసి.. బండి లక్ష్మీదేవి గ్రూపునకు ఆహ్వానం పంపించారు. అయినప్పటికీ లక్ష్మీదేవి గ్రూపు హాజరుకాకపోవడంపై ఆరా తీసిన నూతన సమన్వయకర్త ఈ ఎంపిపి పీఠం వివాదం గురించి తెలుసుకున్నారు. దీంతో రెండు గ్రూపులనూ తన వద్దకు పిలుచుకొని ఎంతో చాకచక్యంగా పథక రచన చేసి తన గెలుపునకు అందరూ సహకరించాలని కోరారు. రెండు గ్రూపులకు చెందిన నాయకులకు సర్ది చెప్పి ప్రస్తుతం ఎంపిపిగా కొనసాగుతున్న ఎంపిపి పొరెడ్డి అరుణను ఒక బృందం జిల్లా కేంద్రంకు తీసుకెళ్లి.. ఆమెతో పదవికి రాజీనామా చేయించినట్లు సమాచారం. దీంతో మార్కాపురం ఎంపిపి పీఠం వివాదం సద్దుమణిగినట్లయిందని, బండి లక్ష్మీదేవి ఎంపిపిగా పదవి బాధ్యతలు చేపట్టనున్నారంటూ మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అరుణ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా గురువారం జడ్‌పి సిఈవోకు అందజేశారు. తన రాజీనామాను ఆమోదించాలని కోరారు.

పోలీసులతో కాల్పులు జరిపించడం హేయం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



నిరసన తెలుపుతున్న నాయకులు

పండించిన పంటలకు కనీస మద్దతు ధర కావాలని కోరడమే నేరమన్నట్లు హర్యానా ప్రభుత్వం రైతు ఉద్యమంపై ఉక్కుపాదం మోపి.. పోలీసులతో కాల్పులు జరిపించడం హేయమైన చర్య అని రైతుసంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు మండిపడ్డారు. హర్యానా పోలీసులు జరిపిన కాల్పుల్లో శుభకరణ్ సింగ్ అనే యువ రైతు మృతి చెందగా మరో 25 మంది రైతులు తీవ్రంగా గాయపడిన ఘటనను ఖండిస్తూ గురువారం రైతుసంఘం ఆధ్వర్యంలో మార్టూరులో ర్యాలీ నిర్వహించారు. కందిమళ్ల రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కనీస మద్దతు ధర చట్టం తెచ్చేవరకు ప్రభుత్వంపై పోరాటం సాగిస్తామంటూ రైతులు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేసేందుకు హర్యానా ప్రభుత్వం దుర్మార్గంగా రైతులపై కాల్పులు జరిపిందన్నారు. రైతుల పట్ల మోడీ ప్రభుత్వ దుర్మార్గానికి ఇదొక నిదర్శనమని అన్నారు. పంజాబ్ నుంచి ఢిల్లీ వైపు వెళ్తున్న రైతులను శత్రు సైనికుల్లా చూడటం హర్యానాలో బిజెపి ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కష్ణమూర్తి ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు పాల్గొన్నారు.

25న గ్రంధావిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖ కవి చదలవాడ లక్ష్మీనరసింహారావు రచించిన 'ప్రబంధ యుగ కర్త ఎర్రా ప్రెగడ' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25న ఉదయం 10 గంటలకు ఒంగోలులోని రంగారాయుడు చెరువు వద్ద గల బ్రాహ్మణ సేవా సమితి కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్నట్లు పద్య సారస్వత పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షులు మాగంటి శ్రీరామమూర్తి, సంస్థ ప్రధాన కార్యదర్శి పింగళి పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సేవా కార్యక్రమాలతోనే సిల్వన్‌రాజ్‌కు ఓదార్పు

వరమ్మ సంస్మరణ సభలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-టంగుటూరు



సిల్వన్‌రాజ్ మాతృమూర్తి వరమ్మ సంస్మరణ సభలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

ఆదాయపన్ను శాఖ సహాయ కమిషనర్ (ఐ.ఆర్.ఎస్) కురుగుంట్ల సిల్వన్‌రాజ్ చేసే సేవా కార్యక్రమాలే ఆయనకు ఓదార్పు అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు. సిల్వన్‌రాజ్ తల్లి వరమ్మ పేరుతోనూ సేవా కార్యక్రమాలు కొనసాగించి.. తల్లి లేని లోటును కొంతయినా పూడ్చుకోవచ్చని సూచించారు. గురువారం స్థానిక అరుంధతి నగర్‌లో సిల్వన్ రాజ్ తల్లి వరమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ సిల్వన్ రాజ్ మాతృమూర్తి వరమ్మ మృతి ఆయనకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సిల్వన్ రాజ్ కుమార్తె మరణం నాటి నుండి ఆమె పేరుతో ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి జిల్లాలోని పలు ప్రాంతాలలో నిరుపేదలు, విద్యార్థులు ఎంతోమందికి సేవా కార్యక్రమాలు అందించి పేరు ప్రఖ్యాతులు గడించారన్నారు. అదేవిధంగా తల్లి వరమ్మ పేరుతో కూడా సేవాకార్యక్రమాలు కొనసాగించాలన్నారు. అనంతరం పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ సిల్వన్‌రాజ్ సేవా కార్యక్రమాలు, తల్లి వరమ్మ ఔదార్యాన్ని కొనియాడారు. సిల్వన్‌రాజ్ తల్లి వరమ్మ సంస్మరణ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఒంగోలులోని ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు, గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి), సిల్వన్‌రాజ్ సతీమణి స్నేహలత, కుమారుడు డాక్టర్ సువర్ణరాజు, కుమార్తె డాక్టర్ మౌనిక, వైసిపి నాయకులు మల్లవరపు కోటిరెడ్డి, తేళ్ల డేవిడ్, టంగుటూరు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, వైసిపి నాయకులు ఉన్నారు.

సిఎం పర్యటనకు పటిష్టమైన బందోబస్తు

- ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి
- 1700 మందితో భద్రత
- సిఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహణ



ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకంలో శుక్రవారం ఒంగోలు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి తెలిపారు. 1700 మంది పోలీసులతో పకడ్బందీ భద్రతను కల్పించామన్నారు. ఎన్.అగ్రహారం వద్ద జరిగే సిఎం పర్యటనపై జిల్లా ఎస్‌పి గురువారం బందోబస్తు విధులలో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులపై దిశానిర్దేశం చేశారు.

సిఎం కాన్వాయ్ ట్రయల్ రన్

అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. హెలిప్యాడ్ నుండి సభా వేదిక జరిగే ప్రాంతం వరకు ట్రయల్ రన్ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బందాలతో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సిఎం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా ఎస్‌పి అధికారులను ఆదేశించారు.

1700 మందితో పటిష్ట భద్రత

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్‌పి తెలిపారు. ఈ బందోబస్త్ కోసం ముగ్గురు ఎఎస్‌పిలు, 16 మంది డిఎస్‌పిలు, 50 సిఐలు/ఆర్ఐలు, 113 ఎస్సైలు, 292 ఎఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్ళు, 745 కానిస్టేబుళ్ళు, 119 ఉమెన్ కానిస్టేబుళ్ళు/హోమ్ గార్డ్స్, 275 మంది హోం గార్డులు, ఏఎస్ఐ/ఏఆర్ఎస్ఐ/ ఏఎన్ఎస్/ఏఆర్‌హెచ్‌సి/ఏఆర్‌పిసి మొత్తం 1669 మంది, 20 స్పెషల్ పార్టీస్ మొత్తం 1700 మందిని కేటాయించామని జిల్లా ఎస్‌పి తెలియజేశారు.

ఎండు తెగులుతో రైతన్న ఆవేదన

ప్రజాశక్తి - పర్చూరు

సెనగ పంటలో ఎండు తెగులు రైతన్నలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. విల్ట యూరోమైసిన్ సిలిండ్రం పైరును దెబ్బతీస్తుంది. డిసెంబర్ మొదటి వారంలో మిగ్గుజాంగ్ తుఫానుతో అదునులో విత్తనాలు ఎదబెట్టలేకపోయారు. అప్పటికి వెదబెట్టిన పొలాలు వరద ముంపుకు గురై దెబ్బ తిన్నాయి. నవంబర్ 15నుంచి డిసెంబర్ 15లోపు సాగు చేయాల్సిన శనగ పైరు డిసెంబర్ నెల్లో సాగు చేయాల్సి వచ్చింది. దీనివల్ల పైరు ఎదుగుదల లేదు. పూత దశలో పైరు ఎండిపోతుండటం సమస్యగా మారింది. ఎండు తెగులను అరికట్టేందుకు రకరకాల మందులు పిచికారి చేసినా ఫలితం ఉండటం లేదని రైతులు వాపోతున్నారు. రాత్రి సమయంలో చలి వాతావరణం, పగలు ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో తెగులు సమస్య మరింత అధికమవుతుంది. ఎకరానికి



ఎండుతెగులుతో ఎండిపోతున్న శనగపైరు

8నుండి10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించిన రైతుల ఆశలు కరిగి పోతున్నాయి. పర్చూరు ప్రాంతంలో బోడవాడ, నాగులపాలెం, కొల్లవారిపాలెం, వీరన్నపాలెం తదితర గ్రామాల పరిధిలో చాలా చోట్ల శెనగపైరు ఎండిపోయింది. పైరు పూర్తిగా వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు దిగాలు పడుతున్నారు. గతంలో ఎండు తెగులు (విల్ట) వల్ల కొద్దిగా నష్టం జరిగేది. ప్రస్తుతం కొద్ది రోజుల కాలంలోనే పొలం అంతా వ్యాప్తి చెంది తీవ్ర నష్టం కలిగిస్తుంది. గత ఏడాది సెనగ సాగు చేసిన రైతుల్లో ఎక్కువ మంది ఎకరానికి 10నుండి 12క్వింటాళ్ల దిగుబడి పొందారు. డిసెంబర్ లో మిగ్గు తుఫాను వల్ల సాగు చేసిన పైరు దెబ్బ తినటం, మళ్లే వేసేందుకు అదును దాటి పోవటం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. ఎండు తెగులు లేని పొలం సైతం ఎకరానికి 7 –8 క్వింటాళ్లకు దిగుబడి మించకపోవచ్చని రైతులు అంచనా వేస్తున్నారు. పైరు ఎదుగుదల ఆశించిన విధంగా లేకపోవడమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. జిల్లాలో సెనగ సాధారణ సాగు విస్తీర్ణం 80365ఎకరాల్లో శనగ పంట సాగు చేశారు. ఎక్కువ శాతం పైరు పర్చూరు వ్యవసాయ డివిజన్లోనే ఉండటం గమనించవలసిన విషయమని, 80365 ఎకరాలలో సాగు చేస్తున్నారు.




వైసిపిలోకి ఆహ్వానిస్తున్న అశోక్ బాబు

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమర్తలూరు మండలం యలవర్రు గ్రామ మాజీ సర్పంచ్ గరికపాటి రత్నబాబు, 12కుటుంబాలు, మున్నంగి అరుణాచలం 4కుటుంబాలు మొత్తం 16కుటుంబాలు టిడిపి నుండి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ వైసిపిలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లగా ముందుకు వెళుతున్నాయని అన్నారు. సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ప్రాంతం

అక్రమంగా ఇసుక తవ్వకాలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవు. యధేచ్ఛగా ప్రొక్లెయిన్‌తో రోజుకు 40 నుండి 50 ట్రాక్టర్ల ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. 20 నుండి 40 అడుగుల లోతు వరకు ఇసుక అక్రమంగా తవ్వేసుకుని అమ్ముకుంటూ వైసిపి నేతలు రూ.లక్షలు దోచుకుంటున్నారు. గ్రామస్థులు ఎవరైనా అడిగితే జెసికెసి సంస్థ అనుమతులు ఉన్నాయంటూ బుకాయిస్తున్నారు. ఇసుక తవ్వకాలతో పొలాల్లో బోర్లు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదీ పరివాహక పొలాలు కోతకు గురౌతాయని రైతులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వార్షికోత్సవ సభలో ఎంఇఒ వెంకట్రామయ్య

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - పర్చూరు

ఉత్తమ శిక్షణ, అత్యుత్తమ క్రమశిక్షణతో విద్యాబోధన చేసి విద్యార్థులను తీర్చి దిద్దాలని ఎంఇఒ పి వెంకట్రామయ్య ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని వీరన్నపాలెం ఎస్ఎన్‌బి జిబిపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. సభకు హెచ్ఎం డి శేషగిరిరావు అధ్యక్షత వహించారు. సభలో ఎంఇఒ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని కోరారు. ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత ఫలితాలతో పాఠశాలకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య తదితర అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో చిట్టినేని సురేష్ బాబు, జి రాఘవేంద్రరావు, కె శ్రీనివాసరావు, హెచ్ఎం ఈదర రాజశేఖర్, టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెద్ద పీటలు వద్దు..కుర్చీలే కావాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలు అధికారం చేపట్టినప్పటికీ బీసీలకు మాత్రం తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఆరోపించారు. మండలంలోని ఐలవరంలో జిల్లా ఉపాధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు నివాసంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంకు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మారినప్పటికీ బీసీలకు పెద్దపీట వేస్తున్నామని ప్రకటించడమే తప్ప కుర్చీలు మాత్రం అందజేస్తున్న దాఖలాలు లేవన్నారు. బీసీలకు పెద్ద పీటలు వద్దు కుర్చీలే కావాలనే నినాదంతో త్వరలో కార్యాచరణ ప్రకటించబోతున్నామని అన్నారు. బీసీలకు సమూచిత స్థానం కల్పించే ఏ పార్టీనైనా ముందుకు వచ్చి హామీనిస్తేనే ఆ పార్టీకి బీసీలంతా మద్దతును ఇస్తారని పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారా బీసీలకు లబ్ధి చేకూర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ల పేరుతో బీసీలను మభ్యపెట్టి మరోసారి ఓట్లు రాబట్టుకునేందుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో బీసీలకు అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. నేడు ఉన్న పథకాలను కూడా తీసివేసి కార్పొరేషన్ల పేరుతో బీసీల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు ఆధ్వర్యంలో మాట్లాడారు. వేమూరు నియోజకవర్గం బీసీలకు సముచిత స్థానం అన్నారు. కల్పించిన వారికే మద్దతు ఇవ్వనున్నట్లు



సమావేశంలో మాట్లాడుతున్న బిసి నాయకులు

తెలిపారు. ఆ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులగణన చేపట్టారని, ఈ కులగణన లెక్కలు తేలక ముందే ఆయన నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించడం విచారకరమన్నారు. కులగణన పూర్తి అయితే దాని ప్రాతిపదికన బీసీలకు ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. దీనిని విస్మరించి లెక్కల తేలకుండా సీట్లు కేటాయించడం, బీసీలను మోసం చేయడమేనని ఆగ్రహ వ్యక్తం చేశారు. బీసీలకు ప్రతి జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంటు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో వేమూరు నియోజకవర్గంలో మండలాల వారీగా బాధ్యులను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. నూతనంగా వేమూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పల్లికోన గ్రామానికి చెందిన రాయన ప్రసాదరావును నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ప్రకటించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఈడే శ్రీనివాసరావు, నాయకులు కూరపాటి రఘురామయ్య, జొన్నాదుల రమేష్, యర్రగళ్ల సాంబయ్య పాల్గొన్నారు.



అస్తవ్యస్తంగా తినిపడేసిన వ్యర్థాలు

భోజనాల వ్యర్థాలతో దుర్గంధం

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక రెవిన్యూ, మండల పరిషత్, ఐసిడిఎస్, వెలుగు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ కార్యాలయం, ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయాల సముదాయం ఆవరణలో తినేసిన బఫే ప్లేట్స్, విస్తర్లు వదిలేయడంతో దుర్వాసన వెధ జల్లుతుంది. ఈనెల 9న వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ సభ నిర్వహించారు. ఆ సభకు హాజరైన ఐదువేల మంది డ్వాక్రా గ్రూపు మహిళలకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. భోజనాలు చేసిన వారు ఎక్కడ పడితే అక్కడ బఫే ప్లేట్ల, విస్తరాకులను వదిలేశారు. 15 రోజులు దాటినా వాటిని తొలగించలేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన ప్రజలకు, అధికారులకు కిందపడేసిన విస్తర్లు దర్శనమిస్తు దుర్వాసన వెదజల్లుతున్నాయి. నిత్యం పరిశుభ్రత గురించి చెప్పే అధికారులు కార్యాలయ సముదాయంలోనే వినియోగించిన విస్తర్లు దుర్వాసన వెదజల్లుతుంటే తొలగించరేమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని భోజన వ్యర్థాలను తొలగించి కార్యాలయాల సముదాయాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



వేమూరులో నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టులపై దాడులకు నిరసన

ప్రజాశక్తి - వేమూరు

జర్నలిస్టులు, పత్రికా కార్యాలయంపై వైసిపి మూకలు చేసిన దాడులకు నిరసనగా గురువారం పట్టణ ప్రధాన కూడలి నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రాలు చేశారు. ర్యాలీకి టిడిపి, జనసేన మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయ బాబు, మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ వైసిపి పాలనలో పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వ్యవహరించటం దారుణం అన్నారు. సొంత మీడియా ఉన్న సిఎం ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడటం సరైనది కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వైసిపి చేస్తున్న అరాచక పాలన ఎత్తిచూపే మీడియాపై అక్కసు వెళ్ళకకునే విధంగా వ్యవహరించటం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టని, ఇలాంటి ఘటనలకు బాధ్యులైన వారిని విచారించి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు, అమర్తలూరు, చుండూరు మండలాల విలేకరులు, ఛానల్ విలేకరులు, ఊస రాజేష్, అనురాధ పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి టిడిపి, జనసేన కూటమి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని టిడిపి నాయకులు అనగానీ శివప్రసాద్ కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో శంఖారావం, బాబు షుఉ్యరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు మినీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను, అరాచకాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకించాలని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో అన్నీ వర్గాల ప్రజలకు ఆన్యాయం జరిగిందని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అబద్ధాలు, అభూత కల్పనలతో అధికారంలోకి వచ్చారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం పూర్తిగా గాడితప్పి తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని అన్నారు. పేదలు, మహిళల ఆర్థిక



సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న టిడిపి నేతలు

స్వావలంబనకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మినీ మ్యానిఫెస్టో చేయూత నిస్తుందన్నారు. టిడిపి చేపట్టే కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. యువత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి వైసీపీ అరాచకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ఎండగట్టాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా టిడిపి, జనసేన ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. కార్యక్రంలో తాతా ఏడుకొండలు, వేజెల్ల పూర్ణానంద, మాజీ సర్పంచ్ యరగళ్ళ శ్రీనివాసరావు, మాజీ ఎంపిటీసీ యరగళ్ళ వీరయ్య పాల్గొన్నారు.

సమాజ గతిని మార్చే శక్తి కవిత్వానిది

ప్రజాశక్తి - బాపట్ల

మనసుకు హత్తుకునే కవిత్వం సమాజ గతినే మార్చేస్తోందని ప్రముఖ కవి బీరం సుందరరావు అన్నారు. జిల్లా రచయితల సంఘం, రోటరీ క్లబ్, చీరాల బత్తుల సర్వీస్ ట్రస్ట్ సౌజన్యంతో స్థానిక రోటరీ కళ్యాణ మండపం లో నిర్వహించిన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా కవితల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ బీరం సుందరరావు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా నేడు కవిత్వం వ్యాప్తి చెందటం శుభ పరిణామమైనప్పటికీ ఆ కవితా వస్తువు పట్ల నేటి వర్ధమాన కవులు బాధ్యత వహించటం లేదన్నారు. కవిత్వం వ్రాయ దల్చుకున్న కవి హృదయులు భాష పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన రచయితల సంఘం అధ్యక్షులు తిమ్మన శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పాత తరం కవుల ను, రచయితలను స్ఫూర్తిగా తీసుకుని తాము సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. బాపట్ల జిల్లాగా



సుందరరావును సన్మానిస్తున్న నిర్వాహకులు

రూపాంతరం చెందాక బాపట్ల కవిత్వ పరిధి విస్తృతం అయ్యేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. చిన్నారుల్లో తెలుగు భాషాభివృద్ధి కోసం వర్కుషాపులు నిర్వహించేం దుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాష అభివృద్ధికి ప్రముఖ కవి, దివంగత పెనుమెత్స శ్రీరా మరాజు స్మారక ట్రస్ట్ ఏర్పాటు చేసి తెలుగు భాషా వికాసా నికి తమ వంతు కృషి చేస్తామని పెనుమెత్స నాగ రాజు పేర్కొన్నారు. వర్ధమాన సినీ కవి ధవళేశ్వరపు జగదీశ్ తెలు గు పద్య వైభవాన్ని వివరించడమే గాక పద్యాన్ని అర్థం చేసుకునే క్రమం తెలిసుండాలని అన్నారు. భాష చారిత్రక అంశాలను వివరిస్తూ మాతృ భాష మనుగడ కోసం చేపట్ట వలసిన చర్యలను వివరించారు. ప్రముఖ పద్య, వచన కవులైన నారాయణం శేషుబాబు, అబ్దుల్ హాఫీజ్, వంగర శ్రీధర్ లను శ్రీ పెన్మెత్స శ్రీరామరాజు సాహిత్య పురస్కారా లతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర స్థాయి వచన కవితల పోటీలో విజేతలైన గోలి రామచంద్రరావు, చుండూరి శేషమాంబ, హైమావతి సత్య, వివిఎస్ఎన్ శర్మ, లీలాకృష్ణ, పూర్ణ ప్రజ్ఞలకు బహుమతులు అందజేశారు. భాగి కృష్ణ మూర్తి తెలుగు పద్య గానాలాపనతో సభికులను అలరిం చారు. ఎయిమ్ సేవ సంస్థ విద్యార్థులు ప్రదర్శించిన వంకర టింకర శొ సందేశాత్మక హాస్య నాటిక ఆహూతు లను విశేషంగా ఆకట్టుకుంది. కార్యదర్శి నందిరాజు విజయ్ కుమార్, బత్తుల బ్రహ్మారెడ్డి, రావూరి వీర రాఘవయ్య, గుండ్రెడ్డి సత్యనారాయణ, లక్కాకుల వెంకటరావు, షేక్ బాబా వలి పాల్గొన్నారు.



మరుప్రోలువారిపాలెంలో నరేంద్రవర్మ

ఇంటింటికీ టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి, జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట – నా బాట, జనసేన, టిడిపి జనబాట కార్యక్రమాన్ని మండలంలోని మరుప్రోలు వారిపాలెం గ్రామంలో గురువారం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి నియంత పాలనకు చరమగీతంపలికి జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామంలో ఇంటింటి తిరిగి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.



టిడిపిలోకి వలసల పర్వం

వాలంటీర్‌తో సహా టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ప్రభుత్వ పాలన పట్ల విసుగుచెంది టిడిపిలోకి వలసలు అధికమయ్యాయని ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని ఆరుంబాక, తుమ్మలపాలెం పంచాయతీల పరిధిలోని 55 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరిలో వాలంటీర్ దాసరి సురేష్, వార్డు మెంబరు, గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. ఎంఎల్ఎ అనగామీ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో పుషదపు కుమారస్వామి, నాగుల నరేంద్ర పాల్గొన్నారు.

నిరుద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి - చీరాల

వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణా కోర్సులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రమణమ్మ తెలిపారు. శిక్షణా కోర్సులు డేటా ఎంట్రీ ఆపరేటర్ – 10వ తరగతి పాస్‌తోపాటు 30ఏళ్లలోపు యువతీ యువకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టైలరింగ్‌లో 35ఏళ్లలోపు యువతకు 3 నెలలు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు గుంటూరు, విజయవాడ, నెల్లూరు, హైదరాబాద్ నందు కల్పించగలరని తెలిపారు. వివరములకు కో– ఆర్డినేటర్ ఎం హారిక 7981443777 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

దేశీయ మేలు జాతి దూడల ప్రదర్శన



లేగ దూడలు ప్రదర్శనలో మద్దు హనుమతురావు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని గవినివారిపాలెంలో పశు సంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ పశు ఘణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈసందర్భం గా జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ మద్దు హనుమంత రావు మాట్లాడుతూ దూడల పోషణలో తీసుకోవాల్సిన మెళుకువలు, యాజమాన్యం గురించి వివరించారు. పశు పోషకులకు ప్రోత్సాహక బహుమతులను కార్యనిర్వహణ అధికారి డాక్టర్ ఎస్‌కె కలేషా, గొర్రెలు మేకల పెంపకం దారుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ బొట్ల రామారావు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఏరియా పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సజ్జా చిట్టిబాబు, పశు వైద్య అధికారులు డాక్టర్ టీ శివారెడ్డి, డాక్టర్ వై పావని, డాక్టర్ డి భాగ్యరాజు, డాక్టర్ వి జయప్రకాష్ పాల్గొన్నారు.

కొల్లూరు : స్థానిక ప్రభుత్వ పశువైద్యశాల్లో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సంయుక్తంగా దేశీయ మేలు జాతి దూడల ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 55దూడలు ప్రదర్శనకు రాగా 33దూడల యజమానులకు బహుమతులు అందజేశారు. మిగిలిన 23దూడలకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బాలశంకర్, పెదరావూరు డాక్టర్ కేతేరశ్వర్, వేమూరు డాక్టర్ కెవి జనార్ధనరావు, కొల్లూరు, అనంతవరం, చిలుమూరు లంక పశు వైద్యాధికారులు బట్టు యశ్వంత్, కె రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, జడ్పిటిసి చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైసీపీ నాయకులు కమ్మెల సాంబశివరావు, దూడల యజమానులు పాల్గొన్నారు.



కొల్లూరులో మేలుజాతి దూడల ప్రదర్శన

వైసిపి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న వైసిపి అరాచక ప్రభుత్వ కుట్రలను టిడిపి నాయకులు ఒక సైన్యంలా తిప్పికొట్టాలని ఎమ్మెల్యే ఏలూ రి సాంబశివరావు కోరారు. తన క్యాంపు కార్యాలయంలో గురువారం మార్టూరు క్లస్టర్ సమావేశం నిర్వహించారు. వైసీపీ నేతలు మళ్లీ అధికారం కోసం దుర్మార్గమై న ఆలోచనలతో అడ్డదారులు తొక్కు తున్నరని అన్నారు. ఒక దుర్మార్గమైన వ్యక్తి తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఓట్లు వేయరని తెలిసినా ప్రజల ఓట్లు తీసేందుకు సైతం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు.



ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

గతంలో ఎన్నడూ చూడని ఎక్కడా లేని విధంగా దుర్మార్గపు ఆలోచనలతో వైసీపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలన్నారు. పర్చూరు లో మనకు పోటీనే లేదని, మన గెలుపు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రను మార్చనుంద న్నారు. ఓట్లు తొలగించేందుకు కుట్రలకు పాల్పడ్డవారు శిక్ష అనుభవిస్తున్నారని, దీనిలో భాగస్వాములు అందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసేలా ప్రతి ఒక్కరు అహర్నిశలు శ్రమించాలని కోరారు.

'ఈ దేశం మాది' పుస్తక కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

దళిత ఉద్యమ నేత డాక్టర్ కత్తి పద్మారావు నూతనంగా రచించిన దేశం మాది పుస్తక ఆవిష్కర సభను జయప్రదం చేయాలని విజయ నగర కాలని వాసులు పేర్కొన్నారు. మండలంలోని విజయనగర కాలనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పుస్తకం ఆవిష్కరణ కరపత్రంను గురువారం ఆవిష్కరించారు. వచ్చే నెల 2న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గ్రామ పెద్దలు

ప్రత్యామ్నాయ సంస్కృతి మేళ, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ చేయనున్నారు. దళిత మేధావు లు హాజ రు కావాలని కోరారు. కార్యక్రమంలో దుడ్డు భాస్కర రావు, తెళ్ల వెంకటస్వామి, గొర్రెపాటి రవి కుమార్, దుడ్డు సుంధర రావు, దేవదానం, రవి, మార్క్, చౌదరి, నాగభూషణం, శ్రీను, సురేష్, ముసలయ్య, లక్ష్మయ్య, జయరాజు పాల్గొన్నారు.



అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్వాడి కార్యకర్త

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం ఎస్సీ, ఎస్టి ఏరియా అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు గురువారం అక్షరాభ్యాసం నిర్వహించారు. మూడేళ్లు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి పాఠశాల్లో ప్రీ స్కూల్ రిజిస్టర్లో పేరు నమోదు చేసినట్లు కార్యకర్త రత్నకుమారి తెలిపారు. అక్షరాభ్యాసం చేసిన నాటి నుండి ఐదు ఏళ్ళు పూర్తయ్యే వరకు ఆట పాటలతో కూడిన విద్య అందించడమే కాక తెలుగు, ఇంగ్లీషు అక్షరాలు నేర్పించనున్నట్లు తెలిపారు.



హనిమిరెడ్డికి స్వాగతం పలుకుతున్న కాలనీ వాసులు

పల్లె పల్లెకూ హనిమిరెడ్డి

ప్రజాశక్తి- సంతమాగులూరు

సంక్షేమ రథసారధి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి మళ్ళీ సిఎంని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసిపి ఇంచార్జి పానెం చిన్న హనిమిరెడ్డి కోరారు. స్థానిక ఎస్సీ కాలనీలో పల్లె పల్లెకు హనిమిరెడ్డి అన్న కార్యక్రమం వైసీపీ నాయకులు జువ్విగుంట రామ్మోహన రావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. హనిమిరెడ్డికి కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ చింతా రామారావు, జడ్పిటిసి అడవి శ్రీనివా సరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, బండి కోటిరెడ్డి పాల్గొన్నారు.



తహసీల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

మతోన్మాద శక్తులను అరికట్టాలి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. చర్చిలు, మసీదులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దారు నాసరయ్యకు వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె జిలాని మాట్లాడుతూ దేశంలో చర్చిలు, మసీదులపై దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. తెలంగాణలో చర్చిపై జరిగిన దాడిలో దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్తార్, అమీన్, బుజ్జి, నాయుడు, రహమత్ పాల్గొన్నారు.

డీఎస్పీ బదిలీ వెనుక రాజకీయ హస్తం!

ప్రజాశక్తి - బాపట్ల

వెంకటేశులు డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గంజాయి విక్రయాలు, అక్రమ మద్యం నియంత్రణకు రాత్రి సమయాల్లో నిబంధనలు పాటించని బార్ షాపులపై గట్టి చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అధికార వైసిపి నేతలే డిఎస్పీని బదిలీ చేయించారనే ఆరోపణలు పోలీస్ శాఖలో చర్చనీయాంశం అయ్యాయి. మూడేళ్ళ పాటు ఒక జిల్లాలో పనిచేసే పోలీసు అధికారిని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ చేయించాల్సి ఉంది.

అభివృద్ధి చూసి ఓటు వేయండి

- మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు
- యువత మేలుకో కార్యక్రమానికి విశేష స్పందన



మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో యువతీ, యువకులు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పేర్కొన్నారు. ఓటు ఫర్ సిబిఎన్, యువత మేలుకో కార్యక్రమం లో భాగంగా గురువారం ఒంగోలు నగరంలోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాలులో విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో దామచర్ల జనార్ధన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. పరిశ్రమల స్థాపనతో పాటు నిరుద్యోగ యువతీ, యువకులకు భృతి అందించామన్నారు. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు చెందిన కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయన్నారు. నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు కావటంతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. గత ఐదేళ్ళ కాలంలో వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, రాష్ట్రం అభివృద్ధిలో మరో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించలేదని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం వారిని మోసం చేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఎక్కడి వేసిన గొంగళి అక్కడ చందంగా ఉందన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారు రానున్న ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గతంలో జరిగిన అభివృద్ధి, నేటి అభివృద్ధిని బేరీజు వేసుకొని తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. టిడిపి హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. అనంతరం యువత మేలుకో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, దామచర్ల జనార్ధన్ కుమార్తె అనీషా ప్రసంగించారు. అనంతరం దామచర్ల జనార్ధన్‌రావును ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, ఆర్ల వెంకటరత్నం నాళం నరసమ్మ, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ముత్తన్న శ్రీనివాసరావు, కార్పొరేటర్ టి రవితేజ, గోపు వీరాంజనేయులు, రావుల పద్మజ , బీరం అరుణారెడ్డి, షేక్ అజిమున్నీసా, మండపాటి ప్రశాంతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

- అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు..
- కలెక్టర్ దినేష్‌కుమార్


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలినేని, కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒంగోలు పర్యటనకు సర్వం సిద్ధం చేశామని, అర్హులైన 21 వేల మంది పేదలకు పట్టాలను సిఎం పంపిణీ చేస్తారని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఒంగోలు మండల పరిధిలోని ఎన్. అగ్రహారం వద్ద శుక్రవారం జరిగే జరుగు పట్టాల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొననున్న నేపథ్యంలో కార్యక్రమం ఏర్పాట్లను సెర్ప్ సిఇఒ ఏఎండి ఇంతియాజ్, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు తలసిల రఘురాం, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ .ఏఎస్ దినేష్ కుమార్, ఎస్‌పి పి.పరమేశ్వర్ రెడ్డి, జెసి ఆర్ గోపాలకష్ణ , మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా తొలి విడతలో ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని 21 వేల మంది అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా పరిధిలో ఇంత పెద్ద ఎత్తున పట్టాల పంపిణీ కార్యక్రమం జరగలేదని, సిఎం చేపట్టనున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. పట్టాలు పంపిణీతో పాటు ఇళ్లు కట్టించే కార్యక్రమం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ టౌన్ షిప్‌లో స్కూల్, అంగన్వాడీ కేంద్రం, బరియల్ గ్రౌండ్స్, ఆరోగ్య కేంద్రం తదితర అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తొలివిడతలో సుమారు 21 వేల మంది అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 70 శాతం మేర రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. మరికొంత మంది ఇటీవల దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు వారికి కూడా రెండో విడతలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ టౌన్ షిప్‌లో 335 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న వాటర్ స్కీమ్‌ను శుక్రవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒంగోలు నగరంలోని అన్నీ డివిజన్ల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, లబ్ధిదారులందరూ కుటుంబ సమేతంగా పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టినట్లు తెలిపారు. విఐపిలు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని మామిడిపాలెంకు చెందిన వైసిపి నాయకులు కళ్ళతోటి ఉదయ్ ఆధ్వర్యంలో 20 మంది ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని దామచర్ల జనార్ధన్‌రావు సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దామాషా పద్ధతిలో టిడిఎస్ చేయాలి

- ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ ఎస్.నరేష్
- టిడిఎస్‌పై అవగాహన



మాట్లాడుతున్న నరేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జీతాలపై టిడిఎస్ ప్రతి నెల దామాషా పద్ధతిలో చేయాలని విజయవాడ ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్(టిడిఎస్) ఎస్.నరేష్ తెలిపారు. స్థానిక పిడిసిసి బ్యాంకు సమావేశ మందిరంలో టిడిఎస్/టిసిఎస్ కట్టే విషయంతో పాటించాల్సిన నియమ నిబంధనలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ నరేష్ మాట్లాడుతూ డిపాజిట్లపై వచ్చే వడ్డీపై ఆదాయపు పన్ను టిడిఎస్ చేయాలని, తక్కువ రేటు చేయాలంటే సెక్షన్ 197లో సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. సంవత్సరానికి రూ.2.40 లక్షలపైబడి భవనాల అద్దె చెల్లిస్తే 10 శాతం టిడిఎస్ చేయాలన్నారు. సమావేశంలో ఇన్‌కం ట్యాక్స్ ఆఫీసర్(టిడిఎస్) ఎస్.జగదీష్, ఇన్‌కం ట్యాక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్, పిడిసిసి బ్యాంకు సిఇఒ ఈ.కోటిరెడ్డి, చార్టర్డ్ అకౌంటెంట్స్ తిరువాయకుమార్, ఎం.విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సంబంధించిన అన్ని బ్రాంచ్‌ల మేనేజర్లు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం

కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలి

కలెక్టర్ రంజిత్ బాషా


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమగ్ర ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై ఈఆర్‌ఓలు, జిల్లా నోడల్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రి సేకరణ, మానవ వనరులు, వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ రూపొందించిన సి-విజిల్ యాప్, ఈఎస్‌ఎంఎస్ యాప్, సువిధ, సక్ష్యం యాప్, ఎన్ కోర్ మేనేజ్మెంట్, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ విధానం అమలు తీరుపై అవగాహన చేసుకోవాలన్నారు. వీటిపై తదుపరి స్థాయి అధికారులకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల విధివిధానాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండే పి.ఓ. లకు బిఎస్‌ఎన్‌ఎల్ సర్వర్ అనుసంధానంతో సిమ్ కార్డులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లాకు పదిమంది ఎన్నికల పరిశీలకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో కవరేజ్, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుపై వీడియో కెమెరామెన్‌లను సమకూర్చుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సమర్థంగా పనిచేసేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. అధికారులు పక్కాప్రణాళికతో పని చేసినప్పుడే సజావుగా ఎన్నికలు నిర్వహించవచ్చన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఈ ఆర్ ఓ లు, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అత్యంత కీలకమైన పదో తరగతి, ఇంటర్మీడియట్, ఒకేషనల్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని జిల్లాల కలెక్టర్లు, అనుబంధ శాఖల అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఒకేషనల్, టెట్, డిఎస్‌సి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో సమగ్ర ప్రణాళికతో అధికారులు బాధ్యతగా పనిచేయాలని మంత్రి సత్యనారాయణ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళిక ఉండాలని, పరీక్షలు సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, సురేష్ మాట్లాడగా జిల్లా నుంచి కలెక్టర్ రంజిత్ బాషా పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు 35 కేంద్రాల్లో జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనుండగా, జిల్లా నుంచి 19,853 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ ఆర్ఐఓ పి.యర్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఎస్ విజయమ్మ పాల్గొన్నారు.

పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించండి

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి, డిఎస్‌సి, టెట్ పరీక్షలు సజావుగా ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తాడేపల్లి లోని విద్యా శాఖ కార్యాలయం నుంచి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ లతో కలిసి కలెక్టర్లతో వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించారు. 10వ తరగతి, డిఎస్‌సి, టెట్ పరీక్షల నిర్వహణ పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫెరెన్స్‌కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర, ఆర్ఐఒ ఏ. సైమన్ విక్టర్, ఆర్టీసి ఆర్ఎం బి. సుధాకర్, వైద్య ఆరోగ్య, విద్యుత్, తపాలా, ఖజానా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పేర్కొన్నారు.